నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12




గర్భిణులు అందుకున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు (ఫైల్)

# హిట్టు.. న్యూట్రిషన్ కిట్టు

తల్లీబిడ్డ ఆరోగ్యానికి భరోసా కల్పించేలా సర్కారు న్యూట్రిషన్ కిట్లు

గర్భిణుల ఆరోగ్యంతోపాటు కడుపులోని బిడ్డ ఎదుగుదలకు దోహదం

అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు రక్తహీనత పరీక్షలు

లోపం ఉన్న వారికి బలవర్ధకమైన ఆహారం అందజేత

జిల్లాలో 16,300 మంది గర్భిణులకు కిట్ల పంపిణీ

సీఎం కేసీఆర్‌ను మరవమంటున్న లబ్ధిదారులు

4వ పేజీలో



'జన్మనిచ్చే తల్లి, పుట్టబోయే బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉండాలి. కడుపులో బిడ్డ ఎదుగుదల కోసం గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి.' ఇవన్నీ అందరికీ సాధ్యం కాదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వమే గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తూ భరోసా కల్పిస్తున్నది. ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నది. రక్తహీనత ఉన్న వారిని గుర్తించి.. అంగన్‌వాడీ కేంద్రాల్లో బలవర్ధకమైన ఆహారం అందజేస్తున్నది. తల్లి కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఎదగడం.. ప్రసవ సమయంలోనూ సమస్యలు తలెత్తకుండా చేయాలనే ఉద్దేశంతో న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. గర్భిణులు సాధారణ ప్రసవం అయ్యేందుకు కూడా కిట్లలోని ప్రొటీన్లు ఎంతో దోహదపడుతున్నాయి. ఈ పథకం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 16,300 మంది గర్భిణులు లబ్ధి పొందారు. తమ ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యంపై ఇంతటి శ్రద్ధ పెడుతున్న సీఎం కేసీఆర్‌ను, తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నటికీ మరువమంటున్నారు లబ్ధిదారులు.

*- భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)*

## భక్తరామదాసు ఎత్తిపోతల ఆలోచన
# ముమ్మాటికీ కేసీఆర్‌దే!

నిజమైన అపర భగీరథుడు కేసీఆర్..

తుమ్మల గొప్పలు కేవలం ప్రగల్భాలు మాత్రమే..

కాంగ్రెస్ పార్టీకి పవర్ ఇస్తే కరెంటు కట్ తప్ప ఇంకేమీ ఉండదు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం నగరంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

4

# కదిలింది కందాళ ప్రచార రథం

- క్యాంపు కార్యాలయంలో తిలకం దిద్ది పంపిన సతీమణి విజయమ్మ
- సొంతూరులో తల్లిదండ్రులు, సోదరుడి సమాధి వద్ద శ్రద్ధాంజలి
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో, సొంత సేవా కార్యక్రమాలతో ముందుకు..

వివరాలు 08లో..



మునిగేపల్లిలో ఎమ్మెల్యే కందాళ ఎన్నికల ప్రచారం

## సీఎం ప్రజా ఆశీర్వాద సభను
# విజయవంతం చేయాలి

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర

అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది

8

# పాలేరుకు మళ్లీ గోదావరి జలాలు

జలాశయంలో పెరుగుతున్న నీటిమట్టం..

నర్సింహాపురం వద్ద ప్రవాహాన్ని పరిశీలించిన సీఈ

4వ పేజీలో

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలు

- బీఆర్‌ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల

8వ పేజీలో



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న లింగాల కమల్‌రాజు


